ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన **తేది: 20-01-2016**

ప్రముఖ కళాకారుడు, గాయకుడు, గేయ రచయిత సుందిళ్ల రాజన్న కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు హామీ ఇచ్చారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాజన్న కొడుకు అజయ్ కి మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా రాజన్న ప్రజల్లో చైతన్యం కలిగించారు. 'తెలంగాణ వచ్చేదాకా తెగించి కొట్లాడుడే' లాంటి పాటలెన్నో రాసాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే రాజన్నకు తెలంగాణ సాంస్కృతిక సారథిలో ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కూడా కల్పించింది. అయితే ఇటీవల తన కొడుకు అజయ్ తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో రాజన్న విషాదంలో మునిగిపోయారు. ఈ లోగా ఎం.టెక్ చదివిన కూతురు శ్వేత వివాహం కూడా నిశ్చయమైంది. పేద కుటుంబానికి చెందిన రాజన్నకు ఆర్థిక భారం మీదపడింది.

ఈ పరిస్థితిలో ముఖ్యమంత్రి ఓఎస్డి దేశపతి శ్రీనివాస్ తో కలిసి రాజన్న బుధవారం క్యాంపు కార్యాలయంలో సిఎంను కలిసారు. తన పరిస్థితిని వివరించారు. రాజన్న పరిస్థితిని విన్న ముఖ్యమంత్రి చలించారు. రంది పడకు రాజన్న అంటూ వెన్నుతట్టారు. నెనున్నానని భరోసా ఇచ్చారు. కూతూరు పెళ్లి తానే జరిపిస్తానని మాటిచ్చి, ఆర్థిక సహాయం కూడా అందిస్తానని, కుమారుడి వైద్య ఖర్చులన్నీ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మకు కూడా రాజన్నను సిఎం పరిచయం చేశారు. ఉద్యమంలో తన వెంట నడిచిన కళాకారుడు అంటూ అతని గురించి చెప్పారు.

సిపిఆర్ఓ టు సిఎం